11

నగరాభివృద్ధి సంస్థ సమావేశమునకు.

విషయము నంబరు :- 209

రి.క.నం.667/87, ఎఫ్-2.

విషయము :- ప్లానింగు - నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నము - పట్టణగృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ, న్యూఢిల్లీ వారి ఋణ సహాయముతో శ్రీ ఆదిభట్ల నారాయణ దాసునగర్ లేఅవుటునందు ప్లాట్లు వేయుట గూర్చి.

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నము పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ, క్రొత్త ఢిల్లీ వారి ఋణ సహాయముతో శ్రీ ఆదిభట్ల నారాయణదాసునగర్ లేఅవుటునందు ప్లాట్లు అభివృద్ధి చేయు పథకమును చేపట్టుట ప్రతిపాదించెను.

ఈ పథకము యొక్క అంచనా వ్యయము రూ.11.81 లక్షలు మరియు అందులో పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ నుండి పొందు ఋణ సహాయము రూ. 5.91 లక్షలు.

ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు మరియు ఋణసహాయము పొందుటకు దరఖాస్తు ఫారములు వగైరా హడ్కో వారి ప్రాంతీయ కార్యాలయము బెంగుళూరు ద్వారా హడ్కో న్యూఢిల్లీ వారి ఆమోదము పొందుటకొరకు పంపుట కొరకు తయారు చేయబడుచున్నది. హడ్కో పథకములకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలెప్‌మెంటును హడ్కో వారి ప్రాంతీయ కార్యాలయము (బెంగుళూరు) వద్ద వుడా టీముతో కలిసి తయారు చేయ వలసి యున్నది. అందువలన దానికి సంబంధించిన సిబ్బంది బృందమునకు నాయకత్వము వహించుటకు శ్రీ ఎమ్.వి.తెలాంగు ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి మరియు ప్రాజెక్టు డైరక్టరుగార్కి మరియు పై పథకమును తనిఖీ చేయుటకు మొదలగు వాటికి గాను బెంగుళూరు వెళ్ళుటకు అనుమతి యివ్వవలసినదిగా కోరడమైనది. మరియు శ్రీ ఎమ్.వి.తెలాంగు, ముఖ్య పట్టణప్రణాళికాధికారి మరియు ప్రాజెక్టు డైరక్టరుగార్కి లోను అగ్రిమెంటుపై సంతకము చేయుటకున్నూ, హడ్కో వారి కోరిన మీదట యీ పథకమునకు సంబంధించిన ప్రతిపాదనలపై స్వల్పమార్పు చేయుటకున్నూ, తగు అధికారములు యివ్వవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరడమైనది.

పై ప్రతిపాదనలు ఆమోదముకొరకు నగరాభివృద్ధి సంస్థ సమావేశమునకు సమర్పించడమైనది.

209

209 ఆమోదించడమ్మైనది.

Plum